Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

స్పాట్ ఎడిషన్

epaper.telanganaveena.com హైదరాబాద్ సోమవారం 08.07.2024

# వైఎస్ఆర్ విగ్రహానికి సీఎం రేవంత్ ఘన నివాళి..







తెలంగాణవీణ, హైదరాబాద్

దివంగత వైఎస్సార్ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నివాళి అర్పిస్తున్నారు నేతలు. పంజాగుట్టలోని YSR విగ్రహానికి నివాళులర్పించారు సీఎం రేవంత్ రెడి. రాజశేఖర్ రెడి జయంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, దీపాదాస్ మున్షీ, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు.



## డ్రగ్స్ టెస్టులో నెగెటివ్ వచ్చింది..

### మా సభ్యత్వం ఇవ్వండి : హేమ



తెలంగాణవీణ, హైదరాబాద్

నటి హేమ.. బెంగళూరు రేవ్ పార్టీలో డ్రగ్స్ తీసుకుంటూ దొరకటంపై అరెస్ట్ అయిన విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే మూవీ ఆర్టిస్ట్ అసోసియేసన్.. మా సభ్యత్వం రద్దు చేశారు. లేటెస్ట్ గా డ్రగ్స్ టెస్టులో నటి హేమకు నెగెటివ్ రిపోర్ట్ వచ్చిందంట.. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. మా సభ్యత్వం మళ్లీ తిరిగి ఇవ్వాలని కోరుతూ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణును కలిసి విన్నవించుకున్నది హేమ. షోకాజ్ నోటీసు కూడా ఇవ్వకుండా.. ముందస్తు సమాచారం లేకుండా మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ నుంచి తొలగించటంపై ఆవేదన వ్యక్తం చేశారామె. నిజానిజాలు తెలుసుకోకుండా.. ఏం జరిగిందో చెప్పుకునే అవకాశం ఇవ్వకుండా నిర్ణయం తీసుకున్నారని.. ఇప్పుడు డ్రగ్స్ టెస్టులో నెగెటివ్ వచ్చిందని.. వెంటనే మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యత్వం తిరిగి ఇవ్వాలని కోరారు హేమ. ఈ మేరకు అధ్యక్షుడు మంచు విష్ణును కలిసి వినతిపత్రం ఇచ్చారామె. మిగతా ఆర్టిస్టులు, అసోసియేషన్ సభ్యులు తనకు మద్దతు ఇవ్వాలని కోరారామె.

## డీఎస్సీని వాయిదా వేయాలని అభ్యర్థుల నిరసన..

## హైదరాబాదులో విద్యాశాఖ కార్యాలయం వద్ద ఉద్రిక్తత!

తెలంగాణవీణ, హైదరాబాద్

డీఎస్సీని వాయిదా వేయాలని కోరుతూ అభ్యర్థులు నిరసనకు దిగడంతో హైదరాబాద్‌లోని విద్యాశాఖ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. 3 నెలలు వాయిదా వేయాలంటూ అభ్యర్థులు కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు. దాంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. వరుసగా పోటీ పరీక్షలు ఉన్న నేపథ్యంలో చదువుకోవడానికి సమయం సరిపోదని అభ్యర్థులు చెబుతున్నారు. ఇటీవలే టెట్ ఫలితాలు విడుదలయిన నేపథ్యంలో డీఎస్సీని వాయిదా వేయాలని అభ్యర్థులు కోరారు. ఇక ఉపాధ్యాయుల నియామకాలు పూర్తి అయ్యేవరకు విద్యా వాలంటీర్లను నియమించాలని వారు కోరుతున్నారు.




## జెనీలియా, రితీష్ చేసిన పనికి ప్రశంసలు కురిపిస్తున్న నెటిజన్స్



తెలంగాణవీణ, సినిమా

జెనీలియా డిసౌజా ఒకప్పుడు కుర్రాళ్ళ ఫెవరేట్ హీరోయిన్. చాలా సూపర్ హిట్ సినిమాల్లో నటించి విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. బాయ్స్ సినిమాతో ఈ ముద్దుగుమ్మకు మంచి క్రేజ్ వచ్చింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో మెరిసింది. జెనీలియా పేరు చెప్తే గుర్తొచ్చే సినిమాల్లో బొమ్మరిల్లు ముందు ప్లేస్ లో ఉంటుంది. ఆలాగే సై, ఢీ, హ్యాపీ, ఆరెంజ్ సినిమాల్లో తన నటనతో ఆకట్టుకుంది. ఇక ఈ అమ్మడు బాలీవుడ్ హీరో రితీష్ దేశ్‌ముఖ్ ను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే..ఇద్దరూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. పెళ్లి తర్వాత జెనీలియా సినిమాలకు దూరం అయ్యారు. ఇటీవలే వేద్ అనే ఓ మరాఠీ సినిమాలో నటించింది జెనీలియా.తాజాగా ఈ సెలబ్రిటీ జంట చేసిన పనికి నెటిజన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇంతకుముందు రితేష్ మాట్లాడుతూ.. "నేనూ, జెనీలియా మా అవయవాలను దానం చేస్తామని ప్రతిజ్ఞ చేశాం" అని రితేష్ తెలిపారు. ఈ విషయాన్ని జెనీలియా కూడా తెలిపింది. ఈ వీడియోను నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆర్గనైజేషన్ షేర్ చేసింది. రితేష్, జెనీలియాకు ధన్యవాదాలు. ఈ ఇద్దరూ తమ అవయవాలు దానం చేస్తానని ప్రమాణం చేశారు. వీరి నిర్ణయం ఎందరికో స్ఫూర్తిగా నిలవాలి' అని రాసుకొచ్చారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. సోనాక్షి సిన్హా, షకీబ్ సలీమ్‌లతో కలిసి రితేష్ 'కాకుడ' సినిమాలో నటిస్తున్నాడు. ఆదిత్య సర్పోత్థర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. జూలై 12న సినిమా విడుదల కానుంది.

## ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా షెడ్యూల్

తెలంగాణవీణ, క్రీడలు

వచ్చే ఏడాది పాకిస్తాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఎనిమిది దేశాలు పాల్గొననున్నాయి. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు జరగనుంది. ఇప్పటికే డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను కూడా ఐసీసీకి పీసీబీ పంపించింది. కానీ దీనికి బీసీసీఐ నుంచి ఇంకా సమ్మతి రాలేదు. భారత ప్రభుత్వం నిర్ణయం మేరకే బీసీసీఐ తదుపరి చర్యలు తీసుకుంటారు.అయితే ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ ప్రతిపాదిత షెడ్యూల్ విడుదలైనట్లు పాక్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. మొత్తం 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందులో ఏడు లాహోర్‌లో జరగగా మూడు కరాచీలో, ఐదు రావల్పిండిలో జరిగేలా షెడ్యూల్ డిజైన్ చేశారు. భారత్-పాకిస్థాన్ మ్యాచ్ మార్చి 1న లాహోర్ లో జరగనున్నట్లు ఇందులో ఉంది. సెమీ ఫైనల్స్‌కు కరాచీ, రావల్పిండి వేదికలుగా, ఫైనల్‌కు లాహోర్ ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇకపోతే ఇక్కడి స్టేడియాలను కూడా ఆధునికరించనున్నారు. వీటి కోసం పీసీబీ 17 బిలియన్ల కేటాయించింది.

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రతిపాదిత షెడ్యూల్ ఇదే

ఫిబ్రవరి 19: న్యూజిలాండ్ vs పాకిస్థాన్ – కరాచీ
ఫిబ్రవరి 20: బంగ్లాదేశ్ vs భారత్ – లాహోర్
ఫిబ్రవరి 21: అఫ్గానిస్తాన్ vs దక్షిణాఫ్రికా – కరాచీ
ఫిబ్రవరి 22: ఆస్ట్రేలియా vs ఇంగ్లాండ్ – లాహోర్
ఫిబ్రవరి 23: న్యూజిలాండ్ vs భారత్ – లాహోర్
ఫిబ్రవరి 24: పాకిస్థాన్ vs బంగ్లాదేశ్ – రావల్పిండి
ఫిబ్రవరి 25: అఫ్గానిస్థాన్ vs ఇంగ్లాండ్ – లాహోర్
ఫిబ్రవరి 26: ఆస్ట్రేలియా vs దక్షిణాఫ్రికా – రావల్పిండి
ఫిబ్రవరి 27: బంగ్లాదేశ్ vs న్యూజిలాండ్ – లాహోర్
ఫిబ్రవరి 28: అఫ్గానిస్థాన్ vs ఆస్ట్రేలియా – రావల్పిండి
మార్చి 1: పాకిస్థాన్ vs భారత్ – లాహోర్
మార్చి 2: దక్షిణాఫ్రికా vs ఇంగ్లాండ్ – రావల్పిండి
మార్చి 5: సెమీ-ఫైనల్ – కరాచీ
మార్చి 6: సెమీ-ఫైనల్ – రావల్పిండి
మార్చి 9: ఫైనల్ – లాహోర్



## నీట్ పేపర్ లీక్ నిజమే – సుప్రీం కీలక వ్యాఖ్యలు

తెలంగాణవీణ,జాతీయం




వివాదాస్పదంగా మారిన వైద్య ప్రవేశ పరీక్ష నీట్ – యూజీ 2024పై సుప్రీం కోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రశ్న పత్రం లీక్ అవడం వాస్తవమే అని తేల్చింది. తాము దోషులను గుర్తించలేకపోయినా, పరీక్ష విశ్వసనీయత కోల్పోయినా, పరీక్షా పత్రం సోషల్ మీడియా ద్వారా లీక్ అయినా రీ-టెస్ట్‌కు ఆదేశించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. లీకేజీ లబ్ధిదారులు ఎంతమంది? వారిని గుర్తించారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ విషయంపై వాదనలు విన్న భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రతో కూడిన ధర్మాసనం, తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. "67మంది అభ్యర్థులు 720/720 మార్కులు స్కోర్ చేశారు. గతంలో ఈ నిష్పత్తి చాలా తక్కువగా ఉంది. లీక్ జరగలేదనే ప్రశ్న ఇక్కడ ఉత్పన్నం కాదు. ఏ మేరకు లీక్ జరిగిందో తాము నిర్ణయిస్తాము. ఈ వ్యవహారంలో కొన్ని అడ్డంకులు ఉన్నాయి. ఈ లీక్ ద్వారా ప్రయోజనం పొందిన వారి సంఖ్య, అందులో ఎంతమంది ఫలితాలను నిలిపివేశారు, వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో మేము తెలుసుకోవాలనుకుంటున్నాం. ఒకవేళ ప్రభుత్వం పరీక్షను రద్దు చేయలేకపోతే, లీకేజీ ద్వారా ప్రయోజనం పొందినవారిని గుర్తించడానికి ప్రభుత్వం ఏం చేస్తుంది? పేపర్ లీక్ అనేది 23 లక్షల మందితో ముడిపడిన అంశం. జాగ్రత్తగా పరిశీలించాకే తీర్పు ఇస్తాం." అని అత్యున్నత ధర్మాసనం వివరించింది.నీట్ ప్రశ్నపత్రం లీక్ అయిందని, అవకతవకలు, అక్రమాలు జరిగాయని, పరీక్షను రద్దు చేయాలని మొత్తం 38 పిటిషన్లు దాఖలయ్యాయి. మరోవైపు, నీట్ పరీక్షను రద్దు చేయకుండా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని (ఎన్‌టీఏ) నిరోధించాలని కోరుతూ గుజరాత్‌కు చెందిన 50మందికి పైగా అభ్యర్థులు పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్లపై సుప్రీకోర్టు విచారణ చేపట్టింది.